18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 4 నవంబర్ 2024 | పేజీలు 9



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఆకాశదీపం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం మూడవ రోజు సాయంత్రం దేవస్థానం ప్రాంగణంలో ఆకాశ దీప కార్యక్రమాన్ని దేవస్థానం పురోహితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణాధికారి టి.బాపిరెడ్డి దంపతులు. డిప్యూటీ ఈఓ ఎన్.ఆర్.కృష్ణారెడ్డి. ఏఈఓ లోకేష్ రెడ్డి, సూపరింటెండెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరి యాదవ్, ఆలయ అధికారులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

### మౌనంగా ఎక్సైజ్ అధికారులు
### తెల్లవారి నుంచి అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు

# పుట్టగొడుగుల్లా బెల్టుషాపులు..!



**విచ్చలవిడిగా దందా కొనసాగుతున్న పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**

**నెలవారీగా మామూళ్ల మత్తులో అధికారులు**

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పలు గ్రామాల్లో ప్రతి పల్లెలో, బెల్ట్ షాపులు జోరుగా సాగుతున్నాయి. దీంతో వయసుతో సంబంధం లేకుండా యువత మద్యానికి బానిసవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. యువత మద్యానికి బానిసై మరణాలకు దిగుతూ నేరస్తులుగా మారి పలు కేసుల్లో చిక్కుకుంటున్నారు. అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా బెల్ట్ షాప్‌లు నిర్వహిస్తున్న ఎక్సైజ్‌శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడంలో ఆంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. బెల్టు షాపుల్లో అధికారులకు భారీగా ముడుపులు మూడుతున్నట్లు సమాచారం. గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నారని సమాచారం తెలిపిన తూతూ మంత్రంగా తనిఖీలు చేపడుతూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పల్లె ప్రాంతాల్లో ఎక్కడ చూసినా పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపుల నిర్వహణ చేపడుతూ ధనార్జనే ధ్యేయంగా నిర్వాహకులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అంతే కాకుండా ఒక్కో బెల్టు షాపు నుంచి నుంచి ఎక్సైజ్ శాఖలోని కొంతమంది అధికారులు భారీగా ముడుపులిస్తున్నట్లు గ్రామీణ ప్రాంతాల్లో బెల్టుషాపుల నిర్వాహకులే స్వయంగా ఆరోపించడం కొసమెరుపు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయవనరులు రావాలంటే మద్యం వ్యాపారం కొనసాగించవలసిందే. ముఖ్యంగా నాయకులకు ఎన్నికల ప్రచారంలో మద్యం ప్రియులు కోసం ఏదోరకంగా హామి ఇవ్వక తప్పదు. గత ప్రభుత్వం మద్యంప్రియుల కోసం ప్రవేటువ్యక్తుల జోక్యం లేకుండ ఏకంగా ప్రభుత్వం మద్యం షాపులు ఏర్పాటు చేసి రాష్ట్రంలో కొన్ని వేలమందికి ఉపాధి అవకాశాలు కల్పించింది. తరువాత ప్రభుత్వం మారింది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పాత పద్దతిని కొనసాగించే ప్రసక్తేలేదని చెప్పడంతో ఒక్కసారిగా మద్యం షాపుల్లో పనిచేసే ఉద్యోగస్తుల నోట్లో వెలక్కాయ పడినట్లు అయింది. దీంతో రాష్ట్రంలోని కొన్నివేలమంది ఉద్యోగులు రోడ్లుపైకి వచ్చి రాస్తారోకో, ర్యాలీలు నిర్వహించారు. కాని పలితం మాత్రం దక్కలేదు దీంతో చేసేది ఏమి లేక ఎక్కడ 'వారు 'అక్కడే అన్న సందంగా గప్ చిప్ గా విరమించుకున్నారు. **కన్నెత్తిచూడని ఎక్సైజ్ శాఖ..?** బెల్ట్ షాపులను నివారించవలసిన ఎక్సైజ్,

మిగతా 8లో

**సూళ్లూరుపేట పట్టణంలో, పల్లెల్లో ఎక్కడ చూసినా బెల్టు షాపుల కిక్కు ఫుల్‌గా కనిపిస్తోంది. ఏ గ్రామంలో చూసినా, ఏ కాలనీలో చూసినా బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. తనిఖీలు చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు ముడుపులు తీసుకుని మౌనంగా ఉంటున్నారని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సూళ్లూరుపేట పట్టణంలో బెల్ట్ షాపులు ఉదయం 5 గంటల నుండి మొదలై రాత్రి ఒంటిగంట వరకు కొనసాగుతున్న మద్యం అమ్మకాలు. ప్రభుత్వ అనుమతితో నడిచే వైన్ షాపులు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు కొనసాగుతాయి.**

## అట్టహాసంగా భూమన ప్రమాణ స్వీకారోత్సవం

**వేలాదిగా తరలివచ్చిన వైసీపీ కార్యకర్తలు, నాయకులు**

**ఒకే వేదికను పంచుకున్న పార్టీ అతిరథ మహారథులు**

**చంద్రగిరిలో మోహిత్ ఓటమికి 25 మంది ఏకమయ్యారు : చెవిరెడ్డి**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన భూమన కరుణాకర్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా జరిగింది. తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీ పరిధిలోని ఓ ప్రైవేటు స్థలంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు వైసీపీ కార్యకర్తలు, నాయకులు వేలాదిగా తరలివచ్చారు. చంద్రగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అతిరథ మహారథులందరూ హాజరై నూతన అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి సారథ్యంలో పార్టీ బలపడాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు అందరూ ఒకే వేదికను పంచుకుని కూటమిసర్కారుపై ఘాటు విమర్శలు చేశారు. వేలాదిగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, నాయకుల ఉత్సాహాన్ని చూసిన పార్టీ ప్రముఖులు అందరూ జగనన్న నిజంగా ఓడిపోలేదని అంతా ఈవీఎంల మాయగా ఉందన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. చంద్రగిరిలో వైసీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఓడించడానికి అంగబలం, ఆర్థిక బలం కలిగిన 25మంది ఏకమై సర్వశక్తులు ఒడ్డారని, అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం పనిచేసిన తనపై తప్పుడు ప్రచారాలతో ప్రజలను నమ్మించి అబద్ధాలతో పులివర్తి నాని అధికారం చేపట్టారని రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి ఘాటుగా విమర్శలు చేశారు. అంతకు ముందు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ తమ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఎంతటి వారినైనా వదిలేది లేదని, ఎంత వరకైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఉద్యమ స్ఫూర్తితో రాజకీయాలు చేసే భూమన కరుణాకర్ రెడ్డి నాయకత్వంలో తమ పార్టీ బలోపేతమై జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ జెండా ఎగురుతుందన్న బలమైన నమ్మకం తనకుందన్నారు. భూమన ప్రమాణస్వీకార మహోత్సవ కార్య క్రమాన్ని అన్నీ తామై నడిపించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వేదికమీదకు వచ్చిన అతిరథ మహారథులు అందరికీ సాదరంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందించారు. గత ఎన్నికల్లో కూటమి పార్టీలు,



మిగతా 2లో

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల భేటీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు.



## రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్‌కు ఘనస్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పార్లమెంటరీ రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఎంపీ సీఎం రమేష్‌కు బిజెపి నాయకులు ఘనస్వాగతం పలికారు. తిరుపతి పర్యటనలో భాగంగా ఆదివారం తాజ్ హోటల్ వద్దకు చేరుకున్న కమిటీ చైర్మన్ సభ్యులు ఎంపీ లక్ష్మణ్ కు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు భాను ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి, రాష్ట్ర నేత కోలా ఆనంద్, నాయకులు సుబ్రహ్మణ్యంయాదవ్, జల్లి మధుసూదన్, నియోజకవర్గ కన్వీనర్ అజయ్ కుమార్, వరప్రసాద్, పాటిబండ మురళి, మల్లారపు రవిప్రసాద్, సుబ్రహ్మణ్యం రెడ్డి కమిటీకి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ఆధునికరిస్తున్న రైల్వేస్టేషన్‌ను త్వరగా నిర్మాణాలు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు.



## నాటు సారా స్వాధీనం... వ్యక్తి అరెస్ట్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలో నాటుసారా అమ్మకాలు జరుగుతున్నాయననే విశ్వసనీయమైన సమాచారం అందుకున్న పెద్దపంజాణి ఏఎస్‌ఐ చంద్రబాబు నాటుసారా అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసి అతను మధ్య నుండి 6లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్టు విలేకరులకు తెలిపారు. పెద్దపంజాణి మండలం, రాయలపేట పంచాయతీ, గుడిపల్లి గ్రామానికి చెందిన సుబ్రమణ్యం ఇంటి వద్ద ప్లాస్టిక్ క్యానులో నాటు సారా విక్రయిస్తుండగా సిబ్బందితో దాడి చేసి అతని వద్ద నుండి నాటు సారా సాధనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఏఎస్‌ఐ చంద్రబాబు తెలిపారు.

## పోలంరెడ్డిని పరామర్శించిన ఎంపీ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న పెళ్లకూరు మండల ఎంపిపి పోలంరెడ్డి శేఖర్ రెడ్డిని శ్రీకాళహస్తి పట్టణంలోని వారి నివాసం వద్ద తిరుపతి పార్లమెంట్ ఎంపి మద్దిల గురుమూర్తి పరామర్శించారు. ఎంపిపి పోలం రెడ్డి శేఖర్ రెడ్డి ఎంపి మద్దిల గురుమూర్తిని శాలువాతో సత్కరించారు.



అనంతరం పలు విషయాలు వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఓడూరు వినోద్ రెడ్డి, సాగి జితేంద్ర, పేట సుధాకర్, అట్ల గోపాల్, ట్రైదులపాటి రఘు రామయ్యలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో డి.అభినాద్ ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా కావలిలో నిర్వహించిన జూజిస్తూ ఏపీ స్టేట్ ఛాంపియన్షిప్ కరాటే పోటీలలో 12 సంవ త్సరాల లోపు విద్యార్థుల పోటీలలో డి.అభినాద్ తన ప్రతిభను చాటాడు. సరస్వతి, ప్రతాప్‌ల కుమారుడైన డి.అభినాద్ శ్రీకోదండ రామస్వామి ఇంగ్లీష్‌మీడియం ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. అదే స్కూలులోని కరాటే మాస్టర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో దాదాపుగా 5 సంవత్సరాల శిక్షణ పొందుతున్నాడు. అతని నైపుణ్యాలను గుర్తించిన కోచ్ అతనిని రాష్ట్రస్థాయి పోటీలకు సన్నద్ధం చేసి ఉన్నతంగా రాణించే విధంగా తర్ఫీదులు ఇచ్చాడని విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు. అధ్యాపకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినాద్‌కు అభినందనలు తెలిపారు.




## వేణుగోపాల స్వామి ఆలయం నుండి కనకదుర్గమ్మకు సారె

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పాతపేట వేణుగోపాల స్వామి వీధి నందు వెలసియుండు వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి అక్కడి నుండి ఆ ఆలయానికి సంబంధించిన ధర్మకర్తల ఆధ్వర్యంలో భక్తులు చే మేళ తాళాలతో పాతపేట నందు వెలసియుండు కనక దుర్గమ్మకు సారేను ఆదివారం ఊరేగింపుగా తీసుకెళ్లడం జరిగింది. అనంతరం కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకం, అర్చన. అనంతరం సారెను అర్చకులు అలంకరించారు. దీంతో భక్తులు అమ్మవారిని దర్శించుకుని వారి మ్రొక్కులను తీర్చుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆలయాల కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు పరశురాం. కె.వి.రమణ, కె.వి.తిరుమల, ప్రకాష్. యువరాజు. ఉప్పు శెట్టిలతోపాటు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సాహిత్యం సమాజాన్ని ప్రభావితం చేయాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** సాహిత్యం సమాజాన్ని ప్రభావితం చేయగలిగినప్పుడే అది చిర కాలమవుతుందని ప్రముఖ శతావధాని ఆముదాల మురళి అన్నారు. ఆదివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరంలో రామిరెడ్డి గారి మాధవరెడ్డి రచించిన గండకీ పద్య కావ్యాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గంగానది ఉపనది మైన గండకి పూర్వ వృత్తాంతాన్ని తీసుకొని ఒక పద్య కావ్యం రాయడం గొప్ప విషయం అన్నారు. ప్రముఖ ప్రవచకర్త గుమ్మడి జయరామిరెడ్డి మాట్లాడుతూ గండకి అనే వేశ్య విష్ణు భక్తితో నదిగా మారి విష్ణువును తన గర్భంలో సాలగ్రామంగా పొందిన కథను అద్భుతమైన పద్య కావ్యంగా మలచిన మాధవరెడ్డి అభినందనీయుడన్నారు. రచయిత దంపతులను తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి.తులసినాదం నాయుడు పుష్పాలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదినాగిరెడ్డి, ఆచార్యదండాల రాధాకృష్ణారెడ్డి, రామిరెడ్డి, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, వసంత, తుషార, భారతి, మల్లెల నాగరాజు, బాలకృష్ణ, ధనంజయ, విజయ్, సయ్యద్ మోహిద్దీన్, చంద్రశేఖరయ్య పాల్గొన్నారు.



# అట్టహాసంగా భూమన ప్రమాణ స్వీకారోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

పచ్చ మీడియా సంస్థలు అన్నీ ప్రజలు అందరికీ మంచి చేసే జగన్మోహన్ రెడ్డిపై తప్పుడు ప్రచారం పదే, పదే చేయడం వల్ల ప్రజలు నమ్మారని, వారిచ్చిన హామీలకు ఆకర్షితులై అధికారం ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా జగన్మోహన్ రెడ్డి పేదలకు పంచే సంక్షేమ పథకాలను నిలిపివేయడంతో మోసపోయినట్లు జనం గుర్తించారన్నారు. మోసంతో వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగే పరిస్థితి లేదని, 2027లో జరిగే జమిలి ఎన్నికలతో మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవడం ఖాయమని ఎంపీ విజయ సాయిరెడ్డి స్పష్టం చేశారు. అలాగే తిరుపతి శాసనసభ్యునిగా, టీటీడీ ఛైర్మన్ గా భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతి నగర వాసులకు వెలకట్టలేని సేవలు అందించారన్నారు. తిరుపతి రూపు రేఖలు మార్చేలా ఆయన కుమారుడు అభినయ్ రెడ్డి రహదారుల విస్తరణ చేయడం వల్ల ఈ రోజు తిరుపతిలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండాపోయిందన్నారు. చిత్తూరు జిల్లా వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేసి గతంలో కార్యకర్తలను విస్మరించామన్న మాటలు పునరావృతం కాకుండా అందరికీ మంచి జరగాలన్న ఆలోచనతో జగన్మోహన్ రెడ్డి భూమన కరుణాకర్ రెడ్డిని జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. ఆయన సారథ్యంలో పార్టీ మరింత బలపడుతుందని, వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాలను పార్టీ చేజిక్కించుకుంటుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. అనంతరం సజ్జల రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ బాబు పాలనలో పోలీసులు వైసీపీ కార్యకర్తలు, నాయకుల మీద తప్పుడు కేసులు పెట్టడానికి పరిమితమవడంతో నేరగాళ్లు బరితెగించి ప్రజల మాన, ప్రాణాలను తీస్తున్నారని విమర్శించారు. అనంతరం రాయలసీమ పార్టీ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంకు అంతిమ గడియలు దగ్గరపడ్డాయన్నారు. ఐదేళ్లు పరిపాలన చేయాల్సిన కూటమి పార్టీలకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పే రోజులు ముంచుకొస్తున్నాయన్నారు. అబద్ధాలతో అందలమెక్కిన వారిపై తిరుగుబాటు చేయడానికి ప్రతి కార్యకర్త సంసిద్ధులవ్వాలన్నారు. చిత్తూరు జిల్లాలో బలమైన నాయ కత్వం ఉందని, భూమన కరుణాకర్ రెడ్డికి జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించడంతో మరింత బలం పెరిగిందన్న విషయాన్ని పార్టీ కార్య కర్తలు, నాయకులు గుర్తించాలన్నారు. రాజశేఖర్‌రెడ్డి కుటుంబంతో విడదీయరాని బంధాన్ని ఏర్పరచుకున్న భూమన సారథ్యంలో కార్యకర్తలు, నాయకులకు మంచి జరుగుతుందని తాను విశ్వసిస్తున్నానని స్పష్టం చేశారు.

**కొత్త ప్రభుత్వం వచ్చిన ఐదు నెలలకే జగన్ వైపు చూస్తున్నారు**

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చిన ఐదు నెలలకే జనం జగన్మోహన్ రెడ్డి వైపు చూస్తున్నారని, ప్రభుత్వం తమను మోసం చేసిందన్న ఆవేశంతో రగలిపోతున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు



వెల్లడించారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు మేలు చేయడం కంటే కీడు ఎక్కువగా చేస్తోందని, అమాయకపు ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నబిడ్డ నుంచి పెద్దవారి వరకు మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే ప్రశ్నించేందుకు వచ్చానన్న పవన్ కల్యాణ్ ఎక్కడ దాక్కున్నారో బయటకు రావాలని డిమాండ్ చేశారు. పదవి చేతికి రాగానే తప్పులు కనబడ లేదా? సనాతన ధర్మ పరిరక్షణకు సాధువులా వేషం వేసి నాటకాలు ఆడిన పవన్ కల్యాణ్ మహిళ మాన, ప్రాణాలను కాపాడటం కూడా సనాతన ధర్మ పరిరక్షణలో భాగమన్న విషయం తెలియదా? అంటూ విమర్శలు చేశారు. చిత్తూరు జిల్లా అధ్యక్షునిగా భూమన కరుణాకర్‌రెడ్డి నియామకం వల్ల పార్టీ బలోపేత మవుతుందని, ప్రతి ఒక్కరు ఆయన నాయకత్వంలో కష్టపడాలన్నారు.

**కార్యకర్తల సంక్షేమం, పార్టీ బలోపేతమే లక్ష్యం..** ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షునిగా తన ముందు కార్యకర్తల సంక్షేమం, పార్టీ బలోపేతమే లక్ష్యంగా కనబడుతోందని భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకురావడానికి ఎంతవరకైనా పోరాడుతానని, మహానేత రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధన, జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుచుకుంటూ పార్టీని అన్ని విధాలుగా బలోపేతం చేస్తానన్నారు. ఇదే జిల్లాకు చెందిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహాయ సహకారాలు, రాయలసీమ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి ఆలోచనలు, తన తమ్ముడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అండతో ప్రతి ఒక్కరికీ అండగా నిలబడి పోరాట పటిమతో ముందుకు వెళతానని స్పష్టం చేశారు. అంతకు ముందు మాజీ మంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ భూమన కరుణాకర్ రెడ్డి నాయకత్వంలో పార్టీ కార్యకర్తలు, నాయకులకు న్యాయం జరుగుతుందన్నారు. సర్వేలతో కాలం వెలిబుచ్చకుండా పార్టీ క్యాడర్‌ను బలపరచేలా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. చంద్రబాబు సర్కారుకు ఆదిలోనే కష్టాలు ఎదురయ్యాయని, ప్రజల ఆగ్రహాన్ని ఆయుధంగా చేసుకుని పోరాటాలు సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మరికొంత మంది మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొని ప్రసంగించారు. చివరగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డిని గజమాలలతో ఘనంగా సత్కరించారు.

## డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్‌కు సన్మానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ కార్యాలయంలో ఆదివారం బైరెడ్డిపల్లి మండలంలోని బెలుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రమణ కుమారుడు వినయ్‌కి హెచ్‌డిఎఫ్‌సిలో ఉద్యోగం తీసి ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు గాను డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ కార్యాలయానికి వెళ్లి ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, వేణు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం.. సూపర్ సక్సెస్

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుంటే వారి జీవితం ఓ కొత్త బంగారులోకంలా ఉంటుందని పూర్వ ఉపాధ్యాయులు తెలిపారు. ఆదివారం ఎస్ఆర్ పురం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 26సంవత్సరాల క్రితం పదోతరగతి చదువుకున్న విద్యార్థులు విద్యార్థివిద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్న స్థితికి చేరుకున్నారు. ఇలా 26 సంవత్సరాల తరువాత అందరూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలవడం చాలా గర్వంగా ఉందన్నారు. అలాగే గతంలో పాఠశాలలో చదువుకునేటప్పుడు విద్యార్థులు వారి మధుర జ్ఞాపకాలను చర్చించుకున్నారు అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించారు. గతంలో చదువుకునేటప్పుడు ఉపాధ్యాయులను ఏ విధంగా బోధించారు ఏ విధంగా విద్యార్థులతో ఉపాధ్యాయులు కలిసి మెలిసి ఉన్నారు. దాన్ని స్మరించుకున్నారు. అనంతరం విద్యార్థులు వారి పరిచయ కార్యక్రమం నిర్వహించి అనంతరం మహిళా విద్యార్థులను పసుపు కుంకుమ చీర బహుమతులుగా ఇచ్చి వారిని సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ అరుణాచలం రెడ్డి, మాజీ ఎంఈఓ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు కోదండ, చంద్రశేఖర్, జయచంద్ర, రామచంద్ర, నీలవర్ణం నాయుడు, గోవిందరాజులు, పూర్వవిద్యార్థులు సింహాద్రి, తిరుమల, భాగ్యరాజ్, చెంగారెడ్డి, దాము రెడ్డి, ధనలక్ష్మి, చిలకమ్మా, గిరిజ, గోవిందరాజులు, హేమాద్రి, హేమవతి పాల్గొన్నారు.



## నైనేరమ్మ ఆలయంలో తులాభారం

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:**



కార్వేటినగరం మండలం డీఎం.పురం పంచాయతీ పాత దేరాకండిగ గ్రామం సమీపంలో నేనేరమ్మ గుంట వద్ద వెలసిన శ్రీశ్రీశ్రీ నైనేరమ్మ దేవస్థానం నందు దేరాకండ్రిగ చెందిన వెంకటేష్ సౌజన్య దంపతులు వారి చిన్నారి తులాభారం ఆదివారం వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి అవ్వా తాతలు సుబ్రహ్మణ్యం.మంజుల పాల్గొనడం జరిగింది.

## పేకాటరాయుళ్ళు అరెస్ట్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పేకాట జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు చేసి వారి వద్ద నుండి1750 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు పెద్దపంజాణి పోలీసులు తెలిపారు. గుత్తివారిపల్లి గ్రామానికి చెందిన అల్సాపురం వెంకటరమణ,బాటకుంట గ్రామానికి చెందిన రవీంద్ర, గుత్తివారిపల్లి గ్రామానికి చెందిన మోహన్‌లు బాటకుంట బండపై పేకాట ఆడుతుండగా వారి వద్ద నుండి నగదు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామని,గుత్తివారిపల్లి గ్రామానికి చెందిన సునీల్, నారాయణ లు పారిపోయారని పోలీసులు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం పట్టివేత

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని 64పెద్దూరు గ్రామపంచాయతీ పరిధిలోని



కుప్పం-కేజీఎఫ్ రహదారి గెసికపల్లి గ్రామ సమీపంలో కుప్పం డీఎస్పీ పార్థసారథి,ఉత్తర్వుల మేరకు కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్ సూచనలపై రాళ్ళబుదుగురు ఎస్సై ఐ.నరేష్ ఆదివారం వాహన తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులు కర్ణాటక మద్యాన్ని అక్రమంగా కర్ణాటక నుండి కుప్పం వైపు తీసుకొస్తుండగా, సదరు కర్నాటక మద్యాన్ని మరియు మద్యాన్ని తరలించడానికి ఉపయోగించిన రెండు మోటార్ సైకిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు.సదరు మొత్తం కర్నాటక మద్యం ప్యాకెట్లు-3024, 285.120లీటర్ల మద్యం విలువ రూ. 1,23,360 లు ఉంటుందన్నారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## పోషకాహారం పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో. ఆదివారం గూడూరు పట్టణంలోని ఓంసాయిరాం చార్టీస్ వృద్ధాశ్రమంలో బాలయ్య పల్లిలోని శ్రీ అష్టముఖ సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం అర్చకులు ఆంజనేయులు మాధురి కుమారుడైన మోక్షిత్ కార్తికేయ జన్మదిన సందర్భంగా వృద్ధులకు మంచి రుచికరమైన టిఫిన్



వసతిని ఏర్పాటుచేశారు. ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయంలో పురోహితం చేస్తూ ఈ విధంగా ఆశ్రమంలో వృద్ధులకు ఒక పూట ఆహార వసతిని కల్పించడం అభినందనీయమని, ఆదర్శమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ ,ట్రెజరీ కాటూరి శ్రీనివాసులు, ఐటిఐ ప్రభాకర్, రిటైర్డ్ ఎస్సై ప్రభాకర్, వాచ్ షాప్ రాము పిల్లిల శ్రీనివాసులు, గోల్డ్ షాప్ మల్లికార్జున , నిర్వాహకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## భూమన కరుణాకర్ రెడ్డితో అంజూరు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్సార్‌సిపి పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన భూమన కరుణాకర్ రెడ్డిని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వైయస్సార్ సిపి పార్టీ నాయకులు. సైనికులు లాగా పార్టీ కోసం కృషి చేయాలని భూమన కరుణాకర్ రెడ్డి తెలియజేశారు.

## శిల్పారామంలో విషాదం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్, తిరుచానూరు పరిధిలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. క్రాస్ వీల్‌లో ఇద్దరు మహిళలు కూర్చొని తిరుగుతుండగా ఒక్కసారిగా కుప్పకూలడంతో ఓ మహిళ అక్కడిక్కడే మృతి చెందింది. మరో మహిళకు తీవ్రగాయాలయ్యాయి. ఆ మహిళ పరిస్థితి విషమంగా ఉండడంతో రుయా ఆసుపత్రికి తరలింపు తరలించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి తిరుచానూరు పోలీసులు విచారణ చేపట్టారు.





## టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత వైకాపా నాయకులకు లేదు

### టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకిటీల

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** టిడిపి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత వైకాపా నాయకులకు లేదని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్ వెంకిటీల పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సురేంద్ర కుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో దోపిడీకి, అరాచకాలు, హత్యలు, అత్యాచారాలు కక్ష సాధింపులకు పాల్పడి, టిడిపి, జనసేన, పార్టీ నాయకులపై అక్రమ కేసులు మోపి అరెస్టు చేయించి వేధింపులకు గురి చేసిన వారికీ అండగా నిలిచిన వైకాపా నాయకులు ఆదివారం తిరుపతిలో ఒక వేదికపై చేరి కూటమి ప్రభుత్వంపై, చంద్రబాబు నాయుడుపై అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటు, దారుణమని వారి ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఐదు నెలల పాలనలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పాలన చూసి తట్టుకోలేక, అసూయతోనే తప్పుడు ప్రచారాలకు తెగబడుతున్నారన్నారు. జగన్ పాలనలో జరిగిన అరాచకాలు, దోపిడీ, అక్రమాలు గుర్తించే ప్రజలు 11 సీట్లుకు పరిమితం చేసి జగన్‌కు ప్రతిపక్ష నాయకుడుగా కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. పవిత్రపుణ్యక్షేత్రమైన తిరుమలలో అక్రమాలకు పాల్పడిన నాయకులు సహితం విమర్శించడం తగదన్నారు. రాష్ట్రాన్ని గంజాయి మయం చేసి అత్యాచారాలను పట్టించుకోని నాయకులు ఇప్పుడు అత్యాచారాలు, అఘాయిత్యాలు జరిగిపోతున్నాయని మాట్లాడుతున్నారని, అమలు చేయని దిశ చట్టాన్ని గూర్చి ప్రస్తావించడం, జగన్ తన విలాసం కోసం 500 కోట్ల రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం చేసారని, గత వైకాపా ప్రభుత్వం 10లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని నిలువుగా దోచుకున్నారన్నారు. జగన్ లాంటి నాయకుడు రాష్ట్రానికి అత్యంత ప్రమాదకరమని, వైకాపా పార్టీని నిలబెట్టుకోవడం కోసమే వైకాపా నాయకులు తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని, జగన్ అసలు స్వరూపాన్ని తల్లి విజయమ్మ, చెల్లి షర్మిల లే బట్టబయలు చేసారన్నారు. వారు రాసిన బహిరంగ లేఖతో జగన్‌పై ప్రజలలో, వైస్సార్‌ను అభిమానించే వారిలలో తీవ్ర వ్యతిరేకత వస్తుండటం తోనే వైకాపా నాయకులు బయటకు డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారన్నారు. వైకాపా నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మి రాష్ట్ర ప్రజలు వైకాపాకు ఓటు వేసే ప్రసక్తే లేదని, రానున్న రోజులలో వైకాపా అధికారంలోకి వస్తుందని వైకాపా నాయకులు భ్రమలో ఉన్నారన్నారు.




## దివ్యాంగుల సమస్యల కోసం ఐక్యంగా పోరాడాలి

**పలమనేరు. మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఉన్న దివ్యాంగుల కోసం ఐక్యంగా పోరాడాలని పిడబ్ల్యుడి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మురళి పిలుపునిచ్చారు. అందులో భాగంగా ఆదివారం పలమనేరు పట్టణంలో ఆశాజ్యోతి దివ్యాంగుల నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మదనపల్లి రోడ్డు సమీపంలో ఉన్న లయన్స్ క్లబ్ లో సుబ్బమ్మ, భాగ్యలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు అనేక సమస్యలతో బాధపడుతున్నారని వారి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జాతీయ మానవ హక్కుల సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి.మునిరత్నం మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న దివ్యాంగుల జీవితాల్లో మార్పు రాలేదని నాయకులు ఎన్నికల అప్పుడు దివ్యాంగులకు లేనిపోని కల్లి బొల్లి మాటలు చెప్పి ఆఖరకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేక పూర్తిగా విఫలమయ్యారని దివ్యాంగుల హక్కుల కోసం మానవ హక్కుల సంస్థ నిరంతరం పోరాడుతుందని హామీ ఇచ్చారు. బహుజన రైతు కూలీల సమైక్య అధ్యక్షులు శివాడి గోవిందు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో దివ్యాంగులకు గత ప్రభుత్వాలు కల్పించిన అవకాశాలను ప్రస్తుత ప్రభుత్వం కూడా అమలు చేయాలన్నారు. దివ్యాంగుల విషయంలో ప్రభుత్వాలు అధికారులు చిన్న చూపు చూడకుండా ప్రభుత్వాల ద్వారా వారికి వచ్చే పథకాలను సకాలంలో అందించాలన్నారు. దివ్యాంగుల హక్కుల




పరిష్కారం కోసం బిఆర్.సిఎస్ ముందుంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా కొంతమంది దివ్యాంగులకు వీల్ చైర్స్, హిరింగ్ హెయిడ్,సంక కర్రలు, బ్లైండ్ స్టిక్స్, హ్యాండ్ స్టిక్స్, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, పిడబ్ల్యుడి. శివకుమార్, హరిత చారిటబుల్. సోమశేఖర్, పిడబ్ల్యుడి ఫెడరేషన్ చెంచులక్ష్మి, కాంచన, కృషి వికాస సంస్థ రమణ, ఆశాజ్యోతి దివ్యాంగుల బృందం రమేష్, రామానాయుడు, భూలక్ష్మి, హరికృష్ణ, సుబ్రహ్మణ్యం, కనకమ్మ, దొరబాబు, పాల్గొన్నారు.

## గోవిందయ్య సేవలు మరువలేనివి

### ఉపవిద్యా శాఖ అధికారి ప్రభాకర్ రాజు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**

మండలంలోని కత్తిరి పల్లి దళితవాడలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన గోవిందయ్య సేవలు మరువలేవని పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజు అన్నారు. కార్వేటినగరం హిందూ ముస్లిం కళ్యాణ్ మండపంలో పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు హృదయ రాజు అధ్యక్షతన జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గోవిందయ్య 33 సంవత్సరాలు విద్యాసంస్థల్లో పాఠశాలలకు అన్నిటికీ ఎనలేని సేవ చేశారని అతనికొస్తున్న జీవితంలో పాఠశాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. ఇతను మొదట చిలమాకులపల్లి, గంగమాంబాపురం ప్రాథమిక పాఠశాల తాత్కాలికి షెడ్డు ఏర్పాటు చేసి పక్క భవనం నిర్మించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజు, మండలవిద్యాశాఖ అధికారులు విజయ్‌కుమార్, బాలసుబ్రమణ్యం, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కిరణ్, వివిధ సంఘ నాయకులు గాజులు నాగేశ్వరరావు, వేణుగోపాల్, గురుమూర్తి, గిరిబాబు, వివిధ పాఠశాలలు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఏపీలో పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన

## - చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ బ్రాండ్ తిరిగి సాధించడం, పారిశ్రామికవేత్తల్లో సడలిన నమ్మకాన్ని తిరిగి పెంపొందించడం, ఏపీలో పెట్టుబడులే లక్ష్యంగా రాష్ట్రం మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన సాగిందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో రాష్ట్రానికి కంపెనీలు, పెట్టుబడులు రాలేదు, వచ్చిన కొంతమంది పారిశ్రామికవేత్తలపైనా బెదిరింపులకు పాల్పడడంతో ఏపీ బ్రాండ్ ఇమేజ్ ఘోరంగా దెబ్బతిందన్నారు. ఈ పరిస్థితుల్లో మంత్రి నారా లోకేష్ వారం రోజులపాటు అమెరికాలో విస్తృతంగా పర్యటించి పెద్ద పెద్ద కంపెనీలు, ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశమై పెట్టుబడులు పెట్టడానికి ఆంధ్రప్రదేశ్ ఎంతో అనుకూలమని వివరించి, వారిలో నమ్మకాన్ని పెంపొందించారన్నారు. ప్రధానంగా మైక్రోసాఫ్ట్, టెస్లా, అమెజాన్, ఎన్ ఇండియా, యాపిల్, సేల్స్ ఫోర్స్, ఫాల్కన్ ఎక్స్, గూగుల్ క్లౌడ్, పెరోల్ గ్రూప్, రేవేచర్, జడ్ స్కాలర్ కంపెనీల సీఈవోలు, ముఖ్య ప్రతినిధులతో మంత్రి సమావేశమై ఏపీలో పెట్టుబడులకు ఆహ్వానించారన్నారు. లాస్ వేగాస్ లో 23 దేశాలకు చెందిన 2,300 మంది చిన్న, మధ్య తరగతి పారిశ్రామికవేత్తలు పాల్గొన్న “ఐటి సర్వ్ సినర్జీ సమిట్ “ లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ ఎంతో అనుకూలమైందో మంత్రి వివరించడం జరిగిందని, ఫలితంగా భారీ స్థాయిలో ఏపీకి పెట్టుబడులు వచ్చేందుకు వీలు కలిగిందన్నారు. గడిచిన ఐదు ఏళ్ల కాలంలో దారితప్పిన పారిశ్రామిక, ఐటీ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు మంత్రి చేస్తున్న ప్రయత్నాలను అభినందించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పాలన సాగుతుందనడానికి ఇదే నిదర్శనమని, ఏపీ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న ప్రయత్నాలకు ప్రజలంతా వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.





## హోం మంత్రి అనితకి కోటా వినుత ఘన స్వాగతం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నగిరి నియోజకవర్గం వడమాల పేట మండలంలో బాలికపై అత్యాచారం చేసి హత్య చేసి సంఘటనలో కుటుంబ సభ్యులను పరామర్శించడానికి విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి వంగలపుడి అనితకి తిరుపతి విమానాశ్రయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఘన స్వాగతం పలికి. మీడియా సమావేశంలో పాల్గొనడం జరిగింది.

## నేడు “మీకోసం - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక” (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు తమ స్థానిక సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్‌కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.



# రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌కి ఘన స్వాగతం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో భాజపా నాయకులతో కలసి రైల్వే స్టాండింగ్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ సిఎం. రమేష్‌కి ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక రైలులో పార్లమెంటరీ కమిటీతో కలసి రేణిగుంట రైల్వే స్టేషనుకి చేరుకున్న రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ డాక్టరు సిఎం రమేష్. జాతీయ ఓబీసీమోర్చా అధ్యక్షులు డాక్టరు కె. లక్ష్మణ్. పార్లమెంటు కమిటీ ఛైర్మన్. కమిటీ సభ్యులను ఘనంగా స్వాగతం పలికి అందరినీ శేష వస్త్రం లతో సన్మానం చేశారు. శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గంలో గల శ్రీకాళహస్తి. రేణిగుంట, ఏర్పేడు. రాచగున్నేరి. మామండూరు రైల్వే స్టేషన్లో మౌలిక సదుపాయాలు. ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం. భద్రత కల్పించడం కోసం సుదీర్ఘంగా కోలా ఆనంద్ చర్చించారు. స్టాండింగ్ కమిటీ ఛైర్మన్. సభ్యులు సానుకూలంగా స్పందించారని కోలా ఆనంద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి. టిడిపి నాయకులు చంద్రయ్య నాయుడు. చెంచయ్య నాయుడు. మిన్నల రవి. జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్. కునాటి నాగరాజు. శ్యామ్ చండ్ గెహ్లోట్. టిడిపి బి. చంద్రా రెడ్డి. రాజా రాయల్, భరత్ కుమార్ నాయుడు, సజ్జలు హరీష్, ఆర్. హరీష్ రెడ్డి, రమణా రెడ్డి. ప్రేమ్ కుమార్ రెడ్డి, జనం కోసం వేణు, రాము, ఆకుల దీలిప్, దేవుళ్ళ రమణ, గురవయ్య. శీను. నాని. అబ్దుల్లా, ప్రదీప్, సంజు, సుబ్బు తదితులున్నారు.



## టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు మమత అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి చైర్మెన్‌గా నియమితులైన బిఆర్ నాయుడును మాజీ సర్పంచ్, టిడిపి మహిళా నేత మమత ఆదివారం ఆయనను కలసి అభినందించారు. ఈ మేరకు హైదరాబాదులోని బిఆర్ నాయుడు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలతో శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుమల శ్రీవారి పట్ల అత్యంత భక్తి భావం కలిగిన ఈయనను చైర్మన్గా నియమించడం అభినందనీయమన్నారు. టీటీడీ ధార్మిక సంస్థ ప్రతిష్టను మరింత ఇమిడింప చేయడంతో పాటు భక్తులకు సేవలను విస్తృతం చేయాలని కోరారు. హిందూ సనాతన ధర్మాన్ని పరిరక్షణ కోసం చిత్తశుద్ధితో పని చేసే బి.ఆర్.నాయుడి సమర్థనీయతను గుర్తించి, టీటీడీ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి మమత కృతజ్ఞతలు తెలియజేశారు.





## హోం మంత్రి అనితకు స్వాగత సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర హోం మంత్రి అనితకు ఘన స్వాగతం లభించింది. రెండు రోజులు పర్యట నిమిత్తం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర హోం మంత్రి అనితను తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ ఘన స్వాగతం పనికి ఘనంగా సత్కరించారు. అలాగే టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ హోంమంత్రికి స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపురి భాస్కర్ యాదవ్, కార్పొరేటర్ అన్నా అనిత, సింగంశెట్టి సుబ్బరామయ్య, బ్యాంకు శాంతమ్మ, పుష్పవతి యాదవ్, కంకణాల రజినీకాంత్ నాయుడు, వెంకట్ రాయల్ హోం మంత్రిని సత్కరించిన వారిలో ఉన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన బోయకొండ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ నుదర్శించుకోవడానికి ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయం 6 గంటలకు బారులు తీరి అమ్మవారిని దర్శించుకోవడానికి మొక్కులు తీర్చుకోవడానికి ముడుపులతో క్యూలైన్లను మహిళలు నిండింది. ఆదివారం సెలవు కావడంతో విద్యార్థులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో అలంకరించారు. భక్తులకు ఏ ఇబ్బంది కలగకుండా ఆలయ ఈవో ఏకాంబరం తాగునీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పెదబోగం చిన్న బోగం సమర్పించే ప్రదేశాన్ని కార్యనిర్వాహణ అధికారి సందర్శించారు. పోలీసు సిబ్బం దితో అమ్మవారిని దర్శించుకొని,కొండపైన ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా బందోబస్తు ఏర్పాటుచేశారు. అర్చకులు గంగిరెడ్డి, కృష్ణప్ప, సుధాకర్, దాము, చిన్న గంగిరెడ్డి ఆలయ సిబ్బంది రామనాథం, వీరకుమార్, మణి, కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, తాతయ్య పాల్గొన్నారు.







# ఆ మార్గంలో వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందే

**- నిద్రావస్థలో మున్సిపల్ అధికారులు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పరమ పవి త్రమైన తిరుపతి పట్టణం ద్వారా రోజూ వేల సంఖ్యలో తిరుమలకు భక్తులు వెళుతూ వస్తూ ఉంటారు రోజు వేల సంఖ్యలో స్థానిక ప్రజలు, స్కూల్ పిల్లలు ఆ మార్గాన తిరుగు తుంటారు అలాంటి రద్దీగా ఉన్న మార్గంలో గత ఐదు రోజులుగా డ్రైనేజీ కాలువ పైప్ లైన్ పగిలి డ్రైనేజీ నీళ్ళు ఎల్లావలా నిరంతరం ప్రవిహిస్తున్నా ఏ అధికారి దీనిమీద దృష్టి సారించి చర్యలు తీసుకోవడం లేదు అదెక్కడో అనుకొంటే పొరపాటే తిరుపతి నడిబొడ్డున ఉన్న అమరావతినగర్, శ్రీ పద్మావతి బాలికొ న్నత పాతశాల రోడ్డు, ఈ మార్గంలో వెళ్లా లంటే ఆదుర్గంద వాసన భరించలేక చాలా మంది ముక్కు మూసుకొని ప్రయాణం చేయా ల్సి వస్తుంది, తిరుపతి మున్సిపల్ అధికారులు ఏ మాత్రం చర్యలు చేపట్టడం లేదు దుర్గంద వాసన భరించలేక ఆ దారిలో కొంతమంది ప్రయాణం కూడా చేయడం లేదని వాపోతు న్నారు, డ్రైనేజీ కాలువ పైప్ లైన్ పగిలి డ్రైనేజీ నీళ్ళు రోడ్డులో పోతున్న కళ్లకు కనబడుతున్న మున్సిపల్ అధికారులు ఏ మాత్రం చర్యలు చేపట్టలేదని విమర్శలు వస్తున్నాయి పేరుకు మాత్రం స్వచ్ఛ తిరుపతి అని తప్ప మున్సిపా లిటీ వారు పెద్దగా పారిశుధ్యంపై శ్రద్ధ చూపలేదని తెలుస్తుంది,ఇకనైనా మునిసిపల్ అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజల ఆకాంక్షిస్తున్నారు.

# కోడిపందెం రాయుళ్ల అరెస్ట్

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలో కోడిపందాలు పందేలు ఆడుతుండగా సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు బృందంతో వెళ్లిగా ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఆదివారం వాకాడు మండలం కొండాపురం గ్రామంలో మారుమూల ప్రాంతంలో కోడి పందెం దారులు కోడిపందాలు ఆడుతుండగా సమాచారం మేరకు వాకాడు ఎస్ఐ నాగబాబు బృందంతో కోడి పందెం చోటకి వెళ్లిగా ఆడుతున్న పందెందారులు పరుగులు తీయగా, మిగిలిన ముగ్గురిని పట్టుకోవడం జరిగింది, వారి వద్ద 1350 రూపాలు దొరికాయి, పట్టుకున్న ముగ్గురు మీద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.







# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారిగా టి బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు నూతన ఈవోగా టి.బాపిరెడ్డి ఆదివారం ఉదయం బాధ్యతలను స్వీకరించారు. మొదట టి.బాపిరెడ్డి కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు. వారిని డిప్యూటీఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం శ్రీ మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలను చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం పరిపాలన భవనంలో టి.బాపిరెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మణ్ణి సేవలో ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని కాళంగి ' నది ఒడ్డున కొలువు తీరి ఉన్న ఆంధ్రా ' తమిళనాడు రాష్ట్రాల భక్తుల కోర్కెలు తీర్చే శ్రీ 'చెంగాళ్ళమ్మను దర్శించు కొనేందుకు తెలుగు దేశం పార్టీ ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే ' భూమా అఖిలప్రియ 'ఆదివారం ఆలయానికి విచ్చేశారు. ఎమ్మెల్యే భూమాకి ఆలయ సహాయ కమీషనర్ లక్ష్మి ప్రసన్న 'స్వాగతం పలికి వేదపండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా సత్కరించి అమ్మణ్ణి తీర్ద ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 'నాయుకులు ' తిరుమూరు సుదాకర్ రెడ్డి 'ఆకుతోట రమేష్ ' ఏ 'జి ' కిషోర్ 'తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షానికి నేలకొరిగి భారీ వృక్షం

**పెనుమూరు, మేజర్ న్యూస్:** అకాలంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల శనివారం పెనుమూరు మండలంలోని ఓ భారీ వృక్షం నేల కురగడంతో ఆ ప్రదేశంలోని ఓ ఇల్లు తీవ్రంగత్వం అయింది. ఈ సంఘటన పెనుమూరు మండలంలోని గుద్యాణంపల్లి హరిజనవాడలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఉన్నాయి. అకాలంగా కురిసిన భారీ వర్షాల వల్ల మండలంలోని పలు గ్రామాలలో కోతకొచ్చిన వారి పైరు నేల కొరిగాయి. అదేవిధంగా పలుచోట్ల విద్యుత్ తీగలపై చెట్టుకొమ్మలు విరిగిపోవడంతో పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం నెలకొంది.భారీ వర్షాలకు పెనుమూరు మండలంలోని గుద్యాణంపల్లి హరిజనవాడ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ ఇంటిపై భారీవృక్షం పడడంతో ఇల్లు,ప్రహరీగోడ కొద్దిగా దెబ్బతిన్నాయి, దీంతో భారీ ఆస్తి నష్టం నెలకొందని ప్రభుత్వం ఆదుకో వాలని బాధితుడు కోరాడు.





# నాదెండ్లను కలసిన జనసేన నాయకులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను గూడూరు జనసేన నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉదయం తిరుమల దర్శనార్థం వచ్చిన నాదెండ్లకు రేణిగుంట విమానశ్రయంలో సాదర స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గంలో పార్టీ ఉన్నతికి తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. నాదెండ్లను కలసిన వారిలో కొణిదల మునిగిరీష్, నయీమ్, చంద్రనీల్, ఇంద్రవదన్‌కుమార్, రవీంద్రబాబు, హసన్ తదితరులు ఉన్నారు.

# శ్రీవారిని మంత్రి నాదెండ్ల

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.





# వైభవంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠ

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని కోనేరు వద్ద వెలిసి ఉండు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ధ్వజ స్తంభం స్థాపన జరిగింది. అర్చక స్వాములు43 అడుగుల ధ్వజ స్థంభ స్థాపన పూజ కార్యక్రమంలో భాగంగా పసుపు, కుంకుమ, స్వచ్ఛమైన ఆవుపాలతో అభిషేకించారు. ధ్వజ స్థంభ పూజ కార్యక్రమానికిమండలంలోని నలుమూలల నుండిభక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్చక స్వాములు వేదమంత్రాలు నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలతోధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠ చేశారు.

# నాదెండ్ల మనోహర్‌కి వీడ్కోలు పలికిన దేవళ్ళం జగదీష్

**రేణిగుంట మేజర్‌న్యూస్:** రెండు రోజుల తిరుపతి పర్యటన ముగించుకుని తిరుగు పయనమైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వీరికి తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం జనసేనా నాయకులు దేవెళ్ళ జగదీష్ ఘనంగా వీడ్కోలు పలికారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాల నందు ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సహాయ కమీషనర్ పార్వతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. పుట్టిన రోజులకి కేకులు కోయడం ఎలా చేస్తారో అలాగే ఒక మొక్కను నాటడం వల్ల పర్యావరణం పరిరక్షణ కృషి చేసిన వారు అవుతారన్నారు. డిస్టిక్ యూత్ చైర్మన్ షేక్ అజారుద్దీన్ కోరారు.. మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ప్రాంతాల్లో మొక్కలు నాటి. శుభ్రపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్లు, ధనుష్,. జనార్ధన్. లీడర్లు శ్రీనివాసులు. నితిన్. తనూజ్. స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.




## నేడు కైవారం తాతయ్య విగ్రహ ప్రతిష్ఠ

**- కార్యక్రమంలో బలిజలు అందరూ పాల్గొనాలి**



కుప్పం,మేజర్ న్యూస్: శ్రీ సద్గురు యోగి నారాయణ బలిజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కైవారం తాతయ్య విగ్రహం ప్రతిష్టాపన చేయడానికి సోమవారం భూమి పూజ నిర్వహిస్తారని, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయిలో ఉన్న బలిజ కుటుంబ సభ్యులు అందరూ వచ్చి పాల్గొనాలని ట్రస్టు అధ్యక్షులు ప్రభాకర్, ట్రస్ట్ సభ్యులు తెలిపారు. 04-11-2024 సోమవారం ఉదయం 09:00గంటల పైన10:30 గంటలు మధ్యలో భూమి పూజ చేస్తారన్నారు. నియోజకవర్గంలో ఉన్న మన కైవారం తాత భక్తాదులు, బలిజలు అందు బాటులో ఉన్న ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు తప్పనిసరిగా కార్యక్రమానికి కుప్పం పట్టణం చెరువు కట్ట పైన సర్కల్లో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, కుప్పం కడ ఆఫీసర్ వికాస్ మరమ్మత్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు, డాక్టర్ బి.ఆర్.డి సురేష్ బాబు, టీటీడీ బోర్డు మెంబర్ శాంతారాం, రాష్ట్ర కార్యదర్శి పి. గోపీనాథ్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శివ శంకర్, జనసేన పార్టీ సమన్వయకర్త డాక్టర్ నరేష్, టిడిపి మున్సిపల్ అధ్యక్షులు ఎస్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొంటారని శ్రీ సద్గురు యోగి నారాయణ బలిజ సేవా ట్రస్ట్ అధ్యక్షులు ఎం. ప్రభాకర్, టస్ట్ సభ్యులు తెలిపారు.

## వెజిటబుల్ మర్చంట్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని సంత గేటు వద్ద వెజిటేబుల్ మర్చంట్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం టిడిపి మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ భాష ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు సంతలో మౌలిక సదుపాయాల వసతి కోసం సోమవారపు సంత గేటు, రోజు వారి కూరగాయల వ్యాపారస్తుల సమస్యల గురించి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారి ద్వారా మున్సిపల్ కమిషనర్ తోను, ఎమ్మార్వో తోను చర్చించి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో సివి రెడ్డి, పోలీస్ గిరి, అబ్బాస్ అలి, నౌషాద్, సద్దాం, షామీర్, అస్లాం, అన్ను, పర్వెజ్,ఇమ్రాన్,దాదు,కరీమ్,ఇమ్తియాజ్, మునీర్, టిడిపినాయకులు కార్యకర్తలు, ఫ్రూట్స్ వ్యాపారులు, కూరగాయల వ్యాపారస్తులు పాల్గొన్నారు.



## వ్యక్తికి ఆర్థిక సహాయం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్ కే వి పేట పంచాయతీ దళితుడు చెందిన దామోదరం రెండు సంవత్సరాలుగా డయాబెటిస్‌తో బాధపడుతున్న, పరామర్శించి, మనోధైర్యాన్ని చెప్పి అతనికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం జనసేన నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, సంయుక్త కార్యదర్శి అన్నామలై, జనసైనికులు దొరబాబు, విజయ్, ఉదయ్. కరుణాకరన్. తదితరులు పాల్గొన్నారు.

## సారా ఊట ధ్వంసం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండలంలోని గోపిశెట్టిపల్లి దళిత వాడలో అక్రమంగా నిలువ వుంచిన నాటు సారా స్థావరాలు పై కార్వేటినగరం పోలీసుల మెరుపు దాడులు నిర్వహించగా ఈ దాడుల్లో 300 లీటర్ల నాటు సారా ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్సై రాజ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహస్య సమాచారంతో దాడులు నిర్వహించి నాటు సారా ఊటను ధ్వంసం చేసాం. మండల పోలీసుల కథనం మేరకు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశానుసారం తమకు వచ్చిన రహస్య సమాచారంతో గోపిశెట్టిపల్లి , కనికాపురం గ్రామ పరిధిలో నాటు సారా స్థానాలపై మెరుపు దాడులు నిర్వహించి అక్కడ ఉన్న నాటు సారా తయారీకి వినియోగించే ఊటను ధ్వంసం చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా నాటు సారాను తయారుచేసినా, విక్రయించినా వారికి చట్ట ప్రకారం శిక్ష పడుతుందని తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజుగౌడ్**

తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: గత ఎన్నికల్లో కూటమి మేనిఫెస్టోలో బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేసి వారి అభివృద్ధికి తోడ్పడాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరు నాగరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దకాపు లేఔట్‌లో బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీలు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ మేరకు బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఇటీవల విజయవాడ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలసి వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశామని చెప్పారు. హామీలు నెరవేర్చడం పట్ల తాము సూచించడంతో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు మేరకు రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించి వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించేలా చేయాలన్నారు. అలాగే బీసీలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి సమగ్రంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీనితోపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో బీసీ భవన్ ఏర్పాటు చేసి తద్వారా బీసీల అభ్యున్నతకు చర్యలు చేపట్టాలని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీల సంక్షేమమే లక్ష్యంగా బీసీ సంక్షేమ సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు వసంత్ కుమార్ పాల్గొన్నారు.



# చదువులు నేర్పిన గురువులకు సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టంగుటూరి ప్రకాశం పంతులు మున్సిపల్ హై స్కూల్ లో 1995-96 విద్య సంవత్సరంలో విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఆదివారం స్కూలు ఆవరణలో పదో తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ కలయిక జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ వృత్తుల్లో స్థిరపడిన వారంతా 28 సంవత్సరాల తర్వాత తాము చదివిన స్కూల్ వద్దకు చేరుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని ఆ లింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన మునిరామయ్య (మ్యాథ్స్), వెంకటేశ్వర్లు (ఇంగ్లీష్), పర్వత రెడ్డి (సోషియల్), ఉపాధ్యాయుని శ్రీదేవి ప్రస్తుత టిపిపిఎం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులును శాలువాలు కప్పి సన్మానించి తమ ఆత్మీయ గౌరవాన్ని చాటుకున్నారు. అనంతరం మధ్యాహ్నం అందరూ కలిసి భోజనం చేసిన తర్వాత వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమతో పాటు పదవ తరగతి చదివి ఆకస్మికంగా తుది శ్వాస విడిచిన మిత్రులను తలచుకొని ఆవేదన చెందారు. వారి ఆత్మకు శాంతి కలగాలంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. తాము విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి పిల్లలు నేడు వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్నత స్థానాల్లో ఉండటం చూసి ఉపాధ్యాయులు ఆనందించారు.



# కామాంధులను కఠినంగా శిక్షించాలి : ఏఐఎస్ఎఫ్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కామాందులను కఠినంగా శిక్షించి చట్టాలను తీసుకురావాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏఐఎస్ఎఫ్ నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగిరి నియోజకవర్గం వడమల పేటలోని ఎస్టి కాలనీ సాన్విక మూడున్నర సంవత్సరంను సుశాంత్ (22) చాక్లెట్ ఆశ చూపించి రేప్ చేసి చంపడం జరిగింది సుశాంత్ ని వెంటనే ఉరితీయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి గవర్నమెంట్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ లో నిరసన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం మారిన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రమే అత్యాచారాలు మానభంగాలపైన ఉన్న ప్రభుత్వంపై విరుచుకోవడం తప్ప తాము పదవిలోకి వచ్చాక ఆ మాటలన్నీ ఎటు పోతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. వీర మహిళలుగా జనసేన కార్యకర్తలకు పేరు పెట్టిన పవన్ కళ్యాణ్ మహిళలకు అండగా ఉంటానని హామీ ఇచ్చినటువంటి చంద్రబాబు నాయుడు మరి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే పదులు సంఖ్యలో అత్యాచారాలు జరిగిన ఇటువంటి చర్యలు తీసుకోకపోవడం ఘోరమైన పరిణామం సాత్విక కుటుంబానికి 10 లక్షలు ఎక్స్‌గ్రేషియోని ఇచ్చి చేతులు దులుపుకోవడం కాకుండా అటువంటి చర్యకు పాల్పడిన వాడిని ఉరితీయాలని అప్పుడే ఆ బిడ్డ ఆత్మకి శాంతి చేకూరుతుందని తెలియజేస్తున్నాం. అత్యాచారం కేసులో నిందితుడిని అరెస్టు చేయడం వారిని జైల్లో పెట్టి మ్యాపడం మానివేసిన రోజు జరిగిన రోజే చేసినవాడికి శిక్షణ వేసిన రోజు మళ్లీ ఇటువంటి చర్యలు జరగకుండా ఉంటాయని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి కోగిలి మునిచందు. పట్టణ కార్యదర్శి అభి. సతీష్. షాహిద్. జయప్రకాష్. నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపట్నం గ్రామపంచాయతీలో టీడీపీ సభ్యత్వ నమోదు

**కోట/వాకాడు, మేజర్‌న్యూస్:** కోట మండలం కొత్తపట్నం గ్రామ పంచాయతిలో గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం 165 బూత్ కన్వీనర్ దక్షాది బాబు అధ్యక్షతన టీడీపీ సభ్యుత్వ నమోదు కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా టీడీపీ సీనియర్ నాయకులు చిల్లకూరు దశరథరామిరెడ్డి, కొత్తపట్నం మాజీ ఎంపీటీసీ సభ్యులు వాటంబేటీ చెంగల్రావు, టీడీపీ నాయకులు తిరుమూరు మురళి, ఇన్నమాల అ నోక్, గ్రామ కాపులు మస్తానయ్య, నాగయ్య, వెంకటేశ్వర్లు బీసీ నాయకులు చల్లా సురేష్,,కుమారి వెంకయ్య, అక్కయ్యగారి శ్రీనివాసులు, 164 బూత్ కన్వీనర్ నెల్లిపొడి వెంకటకృష్ణ,జనసేన ఉపాధ్యక్షుడు కావలి అనోక్, ఇంగిలాల శివ, ఇంగిలాల వెంకటకృష్ణయ్య పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వాటంబేటి చెంగల్ రావు మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవడం వల్ల ప్రతి ఒక్క పేదవాడికి, ప్రతికార్యకర్త కుటుంబానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. నమోదు చేసుకున్న వారికీ ప్రమాదాలు జరిగినప్పుడు పది లక్షలు రూపాయలు వరకు భీమా వర్తిస్తుందన్నారు. అంతే కాకుండా కొత్తపట్నం పంచాయతీ అభివృద్ధికి మన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, చిల్లకూరు దశరథ రామిరెడ్డి లు అభివృద్ధి కొరకు ఎంత గానో సహాయ సహ కారాలు అందిస్తున్నారన్నారు. పంచాయతిలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ ప్రజా సమస్యలు తీర్చడంలో ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని వారు తెలియ జేశారు.






## యూనియన్ బ్యాంక్ సిబ్బంది మారథాన్ రన్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా యూనియన్ బ్యాంక్ ఆధర్యంలో ఆదివారం నగరంలో మారథాన్ రన్ నిర్వహించారు. తిరుపతి రాజకీయ బిజినెస్ ప్రధాన అధికారి  కొర్లం గిరిధర్ ఆధ్వర్యంలో బాలాజీ కాలనీలోని  యూనియన్ బ్యాంకు నుంచి ఆర్డీవో కార్యాలయం మెయిన్ బ్రాంచ్ వరకు ఫ్ల కార్డులు ప్రదర్శిస్తూ మారథాన్ రన్ చేపట్టారు. ఇందులో ప్రాంతీయ కార్యాలయ అధికారి గాలి రాంప్రసాద్, గోపాల కృష్ణ, ప్రాంతీయ ఉప అధికారులు బ్రహ్మయ్య, అభిమన్యు, సుబ్బారావు, లోన్లు రికవరీ ప్రధాన అధికారి, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్ ఫెడరేషన్ జాయింట్ జనరల్ సెక్రటరీ, స్టేట్ చైర్మన్ బంగారంగారు శేషశాయి, డాక్టర్ కామిశెట్టి రామచంద్ర, మాజీ లోన్లు రికవరీ ఆఫీసర్ ఎస్సీ, ఎస్టీ చైర్మన్ గుంటూరు రవికుమార్, వివిధ బ్రాంచ్‌ల ప్రధాన మేనేజర్లు, సహోద్యోగులు పాల్గొన్నారు. అనంతరం ప్రాంతీయ కార్యాలయ ఆవరణలో పర్యావరణ పరిరక్షణకి మొక్కలు నాటారు. తర్వాత కార్యాలయంలో ఏర్పాటు చేసిన విజిలెన్స్ అవగాహన కార్యక్రమంలో పలువురు విశదీకరించారు.

## రికార్డులు లేని 32 బైకులు సీజ్

**- రెండవ పట్టణ సిఐ నెట్టి కంటయ్య**



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరం లోని  టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం నుంచి జరిపిన మెరుపు దాడుల్లో సరైన రికార్డులు  లేని 32 బైకులను సీజ్ చేసినట్లు సీఐ నెట్టి కంటయ్య తెలిపారు. చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, డీఎస్పీ సాయినాథ్ ఆదేశాల మేరకు అనుమానిత ప్రాంతాలలో తని ఖీలు ముమ్మరం చేశామన్నారు. ఇందులో భాగంగా సంతపేట, మంగసముద్రం, లెనిన్ నగర్, ఓబనపల్లి తదితర ప్రాంతాలలో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 32 బైక్లను సీజ్ చేశామన్నారు. ఈ తనిఖీలలో టూ టౌన్ ఎస్ఐ ప్రసాద్  ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## యుటీఎఫ్ మండల అధ్యక్షుడిగా రామచంద్రారెడ్డి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**  మండల యూటీఎఫ్ అధ్యక్షులుగా టీ రామచంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఆదివారం వెదురుకుప్పం మండలం యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ కార్యక్రమం జరిగింది. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా టి రామ చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి గురునాథయ్య, గౌరవ అధ్యక్షులుగా దే సయ్య, కోశాధికారిగా హిమగిరి, మండల మహిళా ప్రధాన కార్యదర్శిగా లీలావతి, సహ అధ్యక్షురాలుగా కల్పన, సహాధ్యక్షుడుగా ఎం శ్రీనివాసులు, మండల సిపిఎస్ కన్వీనర్ రెడ్డమ్మలను ఎన్నుకున్నట్లు యుటిఎఫ్ జిల్లా ఎన్నికల అబ్జర్వర్ పీతాంబర రెడ్డి  తెలిపారు.



## ఇంగ్లీష్ సర్టిఫికెట్ కోర్స్‌కు ఎన్నికైనా దూడల పెంచలయ్య



**దక్కలి మేజర్‌న్యూస్:** రీజనల్ ఇన్ స్టి ట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ సౌత్ ఇండియా జ్ఞానభారతి క్యాంపస్ బెంగుళూరు లో 30రోజులు సర్టిఫికెట్ ఇంగ్లీష్ కోర్స్ నకు తిరుపతి జిల్లా విద్యాశాఖాదీకారి ఆదేశాల ప్రకారం వెల్లంపల్లి య స్ టి కాలనీ ప్రాథమిక పాఠశాల యందు సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేస్తున్న దూడల పెంచలయ్య పంపినట్లు దక్కిలి మండల విద్యాశాఖాది కారి కిల్లా వెంకటేశ్వర్లు తెలిపారు ఈ సందర్బంగా ఎం ఈ ఓ మాట్లాడుతూ ఈ ఇంగ్లీష్ 30రోజులు సర్టిఫికెట్ కోర్స్ 04.11.2024నుండి 03.12.2024 వరకు జరుగుతుంది. ప్రాథమిక పాఠశాల యందు ఇంగ్లీష్ సులభంగా బోదించడానికి ఈ కోర్స్ ఉపయోగపడుతుంది సౌత్ ఇండియా రాష్ట్రాలనుండి ఒక్కొక్క రాష్ట్రము నుండి 25మంది ఉపాధ్యాయలను ఎన్నిక చేసినారు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నుండి 24మంది ఉపాధ్యాయలను ఈ ట్రైనింగ్ నకు స్కూల్ ఎడ్యుకేషన్ ఆఫ్ కమీషనర్ అమరావతి వారు ఎన్నిక చేసినారు. వారిలో తిరుపతి జిల్లా నుండి ఇద్దరు ఉపాధ్యాయులలో దక్కిలి మండలం నుండి దూడల పెంచలయ్య, పెళ్లకూరు మండలం నుండి వెర్రు బాల సుబ్రహ్మణ్యం (బాలు )ఎన్నికైనారు దక్కిలి మండలం నుండి దూడల పెంచలయ్య ను రిలీవ్ చేసి బెంగుళూరు లో జరిగే ఇంగ్లీష్ 30 రోజు లు సర్టిఫికెట్ కోర్స్ పంపడం జరిగిందని ఎం ఈ ఓ తెలిపారు.

# టీడీపీ సభ్యత్వం పార్టీ శ్రేణులకు వరం

## - పార్టీ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి



**పుంగనూరు, మేజర్ న్యూస్:**  తెలుగుదేశం పార్టీ సభ్యత్వము పార్టీ కార్యకర్తలకు వరం లాంటిదని పుంగునూరు మండల అధ్యక్షుడు మాధవరెడ్డి అన్నారు. పుంగునూరు నియోజకవర్గం ఇంచార్జ్ రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండల అధ్యక్షుడు మాధవరెడ్డి మండల పరిధిలోనిమంగళం పంచాయతీలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారుఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం శ్రేణులకు  ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి ఒక కుటుంబంలోనూ సభ్యత్వం నమోదు ఉండే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు గతంలో దేశంలో ఏ రాజకీయ పార్టీ ఆలోచన చేయని విధంగా యువ నేత నారా లోకేష్ బాబు కార్యకర్తల ప్రయో జనాలకు ఆలోచన చేసి 100 రూపాయలు చెల్లించి పార్టీసభ్యత్వంతో గతంలోనే కార్యకర్త మరణిస్తే ఆ కుటుంబానికి రెండు లక్షల రూపా యలు ప్రమాద బీమా ఇచ్చి  ఆ కుటుంబంలో భరోసా నింపే విధంగా వేలాది మంది కార్యకర్తలకు ప్రయోజనం చేకూరినట్లు చేశారన్నారు . నూతన సభ్యత్వం విధానంలో  సభ్యత్వం చేసుకున్న వారికి 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా రూపాయలు ఐదు లక్షలు  దహన సమస్యలకు పదివేల రూపాయలు ఇస్తారని తెలియజేశారు. మండలంలోటిడిపి అభిమానులకు సానుభూతి పరులకు పార్టీ సభ్యత్వ నమోదుపై కార్యకర్తలు అందరూ దృష్టి పెట్టి ఎక్కువ సంఖ్యలో  సభ్యత్వంనమోదు చేయించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో నిజాయితీ నిబద్ధత పారదర్శవంతమైనటువంటి ప్రజాస్వామ్యతమైనటువంటి పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధిని అందించేటటువంటి ప్రభుత్వం తెలుగుదేశం చంద్రబాబు నాయకత్వంలో ఉన్న ప్రభుత్వ అని ప్రజలందరికీ తెలియపరచాలని కోరారు. టిడిపి ప్రభుత్వం సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళం సోము, సంజీవ, గంగాధర్, సల్లవారిపల్లి హరికృష్ణ రెడ్డి, సుబ్రహ్మణ్యం, రమణ పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:**  రెండవపట్టణ పరిధిలో అదవయ్యకాలనీలోని గాడ్ గ్రేస్ సొసైటీవారు నడుపుతున్న. అనాధ



శరణాలయంలోని నిర్భాగ్యులైన వయోవృద్దులకు, పిల్లలకు విశ్రాంత ఎపియస్ ఆర్ టిసి డిపోమేనేజర్ చుండూరు లారెన్స్ భానుప్రకాశ్ ఐదవ ఆదరణకూడిక సందర్బంగా వారి  చుండూరు సుహాసిని దాతృత్వంతో వారి జాపకార్ధం చేస్తున్నపులుసేవా కార్యక్రమాలలో భాగంగా దుప్పట్లను స్థానిక బ్యూరో ఆఫ్ సోషల్ సర్వీస్ స్వచ్ఛంధసేవాసంస్థ ఆధ్వర్యంలో అందజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛంధసేవాసంస్థ అద్యక్షులు, యస్సీయస్టీ అట్రాసిటి కమిటిసభ్యులు కూరపాటి రవీంద్రబాబు మాట్లాడుతూ మాఆత్మీయ బంధువైన భానుబావగారి వర్ధంతి సందర్బంగా అనాధ శరణాల యానికి సాయమందించిన  కుటుంబసభ్యులకు ప్రత్యేక కృతజతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో ఆశ్రమనిర్వాహక పర్యవేక్షకులు భాషాజాన్ పాల్ బాస్ స్వచ్ఛంధ సేవాసంస్థ భాద్యులు యశ్వంత్ బాబు రహంతుల్లా భాషాభాయ్  తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శనీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:**  మండలంలో రాయల చెరువు పంచాయతీ ఛాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ శనీశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటలకు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొని 8 గంటలకు తైలాభిషేకం, 9 గంటలకు పంచామృతాభిషేకం, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఉంగరాల సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ ప్రతి శనివారం శనీశ్వర స్వామికి శని నివారణ పూజలు, గణపతి హెూమం, శని హెూమం, గోపూజ, అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించబడునని తెలియజేశారు. శనీశ్వర స్వామి పూజల్లో అర్థమ శని, అష్టమ శని, ఏలునాటి శని నివారణ పూజలు ప్రతి శనివారం జరుగుతాయని, ముఖ్యంగా శని త్రయోదశి రోజు శని నివారణ పూజలు చేసినచో మంచి ఫలితాలు లభిస్తాయని తెలియజేశారు. శ్రీ శనీశ్వర స్వామి అనుగ్రహం ఉంటే ఆరోగ్యం,



విద్యా, ఉద్యోగం, వ్యాపారం, అన్నింటిలోనూ విజయం కలుగుతుందని తెలియజేశారు. ఆలయంకి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** కోనసీమ జిల్లా మండపేట మండలం ఏడిద గ్రామ దళిత యువకులపై దాడి చేసి పరారైన వారిని  వెంటనే అరెస్ట్ చేయాలని పలమనేరు జాతీయ మానవ హక్కులు అవినీతి నిర్మూలన సంస్థ సభ్యులు  డిమాండ్ చేశారు.సంస్థ సభ్యులు శ్రీనివాసులు అధ్యక్షతన పలమనేరు పట్టణంలో మానవ హక్కుల కార్యాలయంలో నందు ఈ ఘటనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు డివి మునిరత్నం, గుర్రం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దళిత యువకులపై దాడి జరిగి  రోజులు గడుస్తున్న 8 మందిని అరెస్టు చేసి, మిగిలిన వారిని ఇంతవరకు అరెస్టు చేయకపోవడం ఏమిటిని ప్రశ్నించారు. నలుగురు దళిత యువకులను బట్టలూడదీసి అగ్ర కులస్తులు వివక్షణారహితంగా దాడి చేయడం పిరికిపందచర్యగా అభివర్ణించారు. పార్థసారథి, డి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రోజుకు ఏదో ఒకచోట, దళితులపై,మహిళలపై, చిన్నారులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని వీటిని అరికట్టలేక అధికారులు, ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. దళితులపై దాడులు జరిగినప్పుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలపరిస్తే దళితులపై దాడులు జరిగే అవకాశం లేదన్నారు. దళితులపై ఘటనలు జరిగినప్పుడు అధికారులు నామమాత్రంగా విచారణ జరిపి, దాడి చేసిన వారి ద్వారా కౌంటర్ కేసులు తీసుకోవడం వలన భయం లేకుండా విపరీతమైన దాడులు చేయడానికి నాయకులు, అధికారులు వైఫల్యాలే కారణమన్నారు. ఈ విషయంలో పోలీస్ అధికారులు స్పందించి పరారీలో ఉన్న వారిని అరెస్టు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరిపి దాడి చేసిన వారికి కఠినంగా శిక్షలు పడే విధంగా సెక్షన్లు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున, గంగప్ప, ఆనంద్, వెంకటేష్, రమణ, పాల్గొన్నారు.

## కత్తర్లపల్లెలో పారిశుద్ధ్య కార్యక్రమం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు  మండలంలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపట్టినట్లు పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం మండలంలోని మాదనపల్లి గ్రామపంచాయతీ కత్తర్లపల్లి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కత్తర్లపల్లి గ్రామంలో మురుగునీటి కాలంలో శుభ్రం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.



# పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు.!

(మొదటిపేజీ తరువాయి)

పోలీస్, రెవెన్యూ అధికారులు పూర్తిగానే బెల్టు దుకాణాలపై కన్నెత్తి చూడకపోవడంతో ఇక తమ ఇష్టానుసారంగా కొనసాగుతుందని బెల్టు దుకాణాల యజమానులు సంబరాలు మునిగి పోతున్నారు. ప్రభుత్వము ఆధీనంలో నడుస్తున్న లైసెన్స్ కలిగిన వైన్స్ షాపుల్లో లభించని వివిధ రకాల బ్రాండ్ల మద్యం బెల్టు దుకాణాలలో దర్శనమిస్తుందని పలువురు వాపోయారు.

**పేరుకే కిరాణం షాపు అమ్మేది మద్యం.?**

సూళ్లూరుపేట పట్టణ కేంద్రంలోను గ్రామాల్లోనూ కొంతమంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. దీనికి తోడు వైన్‌షాప్‌లో యజమానులు సిండికేట్‌గా ఏర్పడి కొన్ని కొన్ని ఊర్లకు ఒక షాపు అనే విధంగా నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్న కానీ ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామాల్లో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా మద్యం ఏరులై పారుతుంది.



**సంసారంలో మద్యం చిచ్చు...** విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం కారణంగా పచ్చనిసంసారాల్లో చిచ్చు పెడుతుందని గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో యువత పెడదారి పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సర్కారు షాపులకు మంగళం-ప్రవేటు షాపులకు స్వాగతం...**

తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను పెంచుకునేందుకు ప్రవేటు షాపుల కు స్వాగతం పలికారు. సర్కారు పాటకు మంగళంపాడిన సంగతి తెలిసిందే. దీంతో ఆర్థికంగా సామాజికంగా ఉన్న వారు మద్యం షాపుల వేలం పాటలకు ఎగబడ్డారు. ఇందులో భాగంగానే లాటరీ ద్వారా మద్యం షాపులను దక్కించుకున్న వారు షాపులు ఏర్పాటు చేసుకుని గత ప్రభుత్వం నిర్ణఇంచిన రెట్లుకే అమ్మకాలు సాగిస్తున్నారు. దీంతో మద్యం ప్రియులు చంద్రబాబు నాయుడుపై చిందులు వేస్తున్నారు. చెప్పేది ఒకటి చేసేది ఒకటి అన్న నానుడు వినిపిస్తుంది.

**అందరికి అందుబాటులో బెల్టు షాపులు...**

సాధారణంగా పట్టణ గ్రామీణ ప్రాంతాలలో పెద ప్రజల కు అందు బాటులో ఆసుపత్రులు ఏర్పాటు చేయడం సహజం. కాని వీటికి భిన్నంగా ప్రవేటు మద్యం షాపుల యజమానులు అంతా సిండికేట్ అయిపోయి సూళ్లూరుపేట నియోజికవర్గం లోని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసుకుని మద్యం వ్యాపారస్తులు మూడు పువ్వులు ఆరు కాయలుగా తమ ఆదాయాలను పెంచుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

# క్రికెట్ పోటీలకు గోడ పత్రిక విడుదల

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఆదిశంకర అల్యూమిని క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో డిసెంబర్ 7వ తేదీన నిర్వహించనున్న క్రికెట్ పోటీలకు సంబంధించిన గోడ పత్రికలను గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యాలయంలో ఆవిష్కరించారు. గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులకు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు మధ్య క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుత విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా జరిగే విధంగా నడుచుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ మోహన్ గాంధీ గోపాల్ నాయుడు, ఆదిశంకర కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్య నేర్పించాలి

**విద్యార్థినులకు స్వీయ రక్షణ విద్యలపై అవగాహన కల్పించాలి**

**వడమాలపేట మండలంలో జరిగిన ఘోరఘటన జరగకుండా సమాజంలో మార్పు తీసుకురావాలి**

**ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**

**చిత్తూరు, మేజర్‌న్యూస్:** ఆధునిక సమాజంలో చిన్నారుల పై జరుగుతున్న అఘాయిత్యాల నిర్మూలన కోసం.., సమాజంలో మార్పు తీసుకురావాలని, గురువులు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ముఖ్యంగా నగరి నియోజకవర్గం,వడమాల పేట మండలంలో జరిగిన అమానవీయ ఘటన నేపథ్యంలో...విద్యార్థినులకు స్వీయ రక్షణ విద్యల పై అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ దిశేనిర్థేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చిత్తూరు జిల్లా శాఖ నేతృత్వంలో ఆదివారం పూతలపట్టులోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగిన చిత్తూరు జిల్లా శాఖ 17వ జిల్లా మహాసభలకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు కల్యాణ మండపానికి చేరుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు యూటిఎఫ్ నాయకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం అమరులైన గురువుల చిత్రపటాలకు ఆయన పుష్పాలు సమర్పించి ఘన నివాళి అర్పించారు.

తర్వాత జరిగిన సమావేశంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. గురువులు కూడా సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని సూచించారు. దేశంలో అమానవీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమాజంలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వడమాలపేట మండలంలో జరిగిన ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..చిన్నారుల పై జరుగుతున్న అఘాయిత్యాల నేపథ్యంలో తల్లి తండ్రుల వైఖరిలో కూడా మార్పు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. సమావేశానంతరం యూటిఎఫ్ నాయకులు తమ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను ఎంపీ దగ్గుమళ్ళకు సమర్పించారు. దీనికి ప్రసాదరావు సానుకూలంగా స్పందించి, వేలూరు సియంసి ఆసుపత్రిలో ఉపాధ్యాయులకు రీయింబర్స్మెంట్ వైద్యాన్ని అందించాలని సియంసి ఆసుపత్రి వైద్యులకు ఇదివరకే సూచించినట్లు తెలియజేశారు. ఇందుకు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కృష్ణాపురం జలాశయం జల హారతి ఇచ్చిన ఎమ్మెల్యే

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**

కార్వేటినగరం మండలం, అమ్మపల్లి పంచాయతీలో ఉన్న కృష్ణాపురం జలాశయం జల హారతిని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్ ఇచ్చారు.అనంతరం జలాశయాన్ని సందర్శించి అధికారులను అడిగి ఇక్కడ లోటు పాట్లను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కృష్ణాపురం జలాశయంలో ఉన్న లోటుపాట్లను త్వరలో సరి చేయిస్తానని కుడి ఎడమ కాలువల ద్వారా రైతులకు నీరు అందించే కార్యక్రమం చేస్తామని, జలాశయాన్ని సందర్శించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు ఇక్కడికి వచ్చి స్వచ్ఛమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారని వారి భద్రతను చూసుకోవాలంటూ తెలిపారు.



కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర రెడ్డి, కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు సుబ్బారెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వ కార్యదర్శి మాదిరాజు జనార్దన్ రాజు, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరాజు, ఎస్ఆర్.పురం మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు గుండయ్య, బీగల రమేష్, హేమంత్ రెడ్డి, అన్నారెడ్డి రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిరంజీవి, శేఖర్, సోమశేఖర్ రవి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు నీటి పారుదల శాఖ అధికారి పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## నేరాల నియంత్రణ కోసం కార్డన్ సెర్చ్

**- నాయుడుపేట డిఎస్పి చెంచు బాబులి**

**- అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలిలి**

**- శివారు ప్రాంతాల్లోని గృహాల్లో సోదాలు**

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చెయ్యడమే లక్ష్యంగా కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు కోరారు.నాయుడుపేట మండల పరిధిలోని మేనకూరు లో ఆదివారం ఆయన పోలీస్ సిబ్బందితో కలిసి కార్డన్ చర్చ్ నిర్వహించారు. విస్తృత తనిఖీలు చేపట్టారు. శివారు కాలనీలను భారీగా పోలీసులు చుట్టుముట్టి ప్రతి ఇంటిలోనూ సోదాలు చేశారు.రౌడీ షీటర్లు, సస్పెక్ట్‌షీటర్లు, పాత నేరస్థుల సమాచారాన్ని సేకరించారు. ఎవరైనా అనుమానితులు కన్పించినా, ఏదైనా సమాచారం ఉన్నా వెంటనే 100కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. అనుమానస్పద వ్యక్తుల సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. చట్టవ్యతిరేక, ఆసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసే ఉద్దేశంతో నాయుడుపేట మండలంలోని మేనకూర్లో నివాసం వుంటున్న కొత్త వ్యక్తులను విచారించారు. వారి వివరాలను సేకరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు. కొత్తవ్యక్తుల సమాచారాన్ని 100, 112లకు ఫోన్ చేసి చెప్పాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఆయన వెంట నాయుడుపేట టౌన్ సిఐ బాబి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో
## అస్సాం మారి గౌన్ జిల్లా జైలు నుండి పారిపోయిన వ్యక్తి

**సూళ్లూరుపేట మేజర్ న్యూస్ :** అస్సాం మారి గౌన్ జిల్లా జైలు నుండి మహ్మద్ జీయలుల్ ఇస్లాం వయసు 23 వ్యక్తి అక్టోబర్ 11-10-2024 తేదీన పారిపోయి ఆంధ్రప్రదేశ్ లోని పారిశ్రామిక సెజ్ లో తడ మండలం లోని మాంబట్టు గ్రామంలో ఉండగా జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు డీస్పీ చెంచు బాబు ఆధ్వర్యం లో సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి కృష్ణ పరివేక్షణలో స్థానిక సూళ్లూరుపేట సబ్ ఇన్స్పెక్టర్ వేటూరి బ్రమ్మ నాయుడు వారి బృందం చాకచక్యంగా పట్టుకొని అస్సాం పోలీసులకు సమాచార అందజేశారు. పట్టుబడిన వ్యక్తిని కోర్టులో హాజరపరిచి అస్సాం పోలీసులకు అప్పగించినట్లు ఎస్సై వి బ్రహ్మనాయుడు తెలిపారు.




## సూరయ్యపాలెం ప్రజావేదిక నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం అమ్మపల్లి పంచాయతీలో ఉన్న సూరయ్య పాలెం గిరిజన కాలనీలో ప్రజావేదిక కార్యక్రమాన్ని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ థామస్ నిర్వహించారు. గ్రామంలో త్రాగునీటి సమస్య ఉందని గ్రామానికి ఓహెచ్ఆర్ ట్యాంక్ నిర్మించాలని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లడంతో వెంటనే జిల్లా కలెక్టర్ సంప్రదించి 3లక్షలతో వ్యయంతో నిర్మాణం చేపడతామని చెప్పడంతో గ్రామస్తులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణాపురం జలాశయంలో మూడు లక్షల చేప పిల్లలు జలాశయాలు విడుదల చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్డును నిర్మాణం పూర్తి చేయాలన్నారు. గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని చెప్పడంతో పంచాయతీ అధికారి స్పందించి వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షులు



చంగల్రా యాదవ్, రమేష్, రాజేందర్ రెడ్డి, అన్నా రమేష్ రెడ్డి, హేమంత్ రెడ్డి, జనార్ధన రాజు, రామచంద్ర రాజు, గణేష్ రాజు, సుబ్బారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.




## నెల్ క్యాస్ట్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** గూడూరు శివారు ప్రాంతంలో ఉన్న “నెల్ క్యాస్ట్” పరిశ్రమలో కోర్ సెక్షన్ లో షిఫ్ట్ ఆపరేటర్ గా పనిచేస్తున్న గోపికృష్ణ (35) పనిచేస్తూ డ్యూటీలో నే ప్రమాదానికి గురై శనివారం మరణించడం జరిగింది. ఈ విష యంపై గూడూరు సి.ఐ.టి.యు కార్యాలయంలో కార్మిక సంఘం నాయకులు ఆదివారం రోజు ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ నెల్ క్యాస్ట్ పరిశ్రమలో పనిచేస్తూ ప్రమాదానికి గురై మరణించిన గోపికృష్ణ (35), కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్ గ్రేషియా ను వెంటనే అందించాలని, అలాగే ప్రభుత్వం నుండి రావలసిన సహాయ సహకారాలను వెంటనే బాదిత కుటుంబానికి అందించాలని వారు డిమాండ్ చేశారు, నెల్ క్యాస్ట్ పరిశ్రమలో దీర్ఘకారకంగా ఉన్న మిషనరి తుక్కు పట్టి పో వడం, వాటి స్థానంలో కొత్త మిషనరీ బిగించకపోవడం కార్మికుల మృతికి ప్రధాన కారణం అని వారు తెలియజేశారు. పరిశ్రమలలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం ప్రధాన లోపం, గతంలో కూడా నెల్ క్యాస్ట్ పరిశ్రమ నందు పనిచేస్తున్న అనేకమంది కార్మికులకు చేతులు, కాళ్లు, ప్రమాదవశాత్తు పోగొట్టుకోవడం అంగవైకల్యాలతో వీధిని పడిన కుటుంబాలు అనేకం ఉన్నాయని వారందరికీ పూర్తి బాధ్యత నెల్ క్యాస్ట్ యాజమాన్యం బాధ్యత వహించాలని వారి డిమాండ్ చేశారు. ఇలాంటి పరిశ్రమలపై సంబంధిత అధికారులు, లేబర్ అధికారులు గాని, నాయకులు గాని, పట్టించుకొని బాధ్యత కుటుంబాలకు న్యాయం చేసిన దాఖలాలు ఇప్పటివరకు లేవని, ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి జరుగుతున్న ప్రమాదాలపై ఉన్నత స్థాయి అధికారులచేత విచారణ చేసి యాజమాన్యంపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు జోగి. శివకుమార్, సి.ఐ.టి.యు. అధ్యక్ష,కార్యదర్శులు, బి.వి. రమణయ్య, ఎస్.సురేష్, జిల్లా కమిటీ సభ్యులు పి.శ్రీనివాసులు, బి.చంద్రయ్య పాల్గొన్నారు.

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డిని కలిసిన కన్నలి ప్రవీణ్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నలి ప్రవీణ్ రెడ్డి మర్యాదపూర్వ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

